ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి: ఎంపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసేలా త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. ఈఎస్ఐసి డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా హాస్పిటల్ ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. స్థల పరిశీలనకు సంబంధించి అంశాలపై మాట్లాడారు. త్వరితగతిన నిర్ణయం తీసుకుని హాస్పిటల్ ఏర్పాటు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

మంగళవారం 11 ఫిబ్రవరి, 2025. 4 పేజీలు

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకట్రావు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదవాళ్ళకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని గాంధీ బొమ్మ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయింపులు గ్రామాల్లో మూడు సెంట్లు నగరాల్లో రెండు సెంట్లు అదేవిధంగా ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించారు కానీ నేటికీ ఎనిమిది నెలలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు అర్హులైన వారికి ఏ ఒక్కరి కూడా ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు దాఖలాలు లేవు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు దరఖాస్తు కోసం ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఆన్లైన్లో దరఖాస్తు ఓపెన్ కావడం లేదని అధికారులు చెబుతూ పంపించేస్తున్నారు ఇది కూటమి ప్రభుత్వం వైఫల్యం పేద ప్రజలకు చేస్తున్నటువంటి దగా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వం పై ఉంది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రామరాజు, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి,సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి విజయకుమార్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, జిలాని ఖాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాళ్లు విజయమ్మ, సరోజిని, సంపూర్ణమ్మ, జ్యోతి,చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తేనే మంచి ఫలితాలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :విద్యార్థులందరూ ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా పరీక్షలకు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి నిర్వహించిన పరీక్షా పే చర్చ- 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని వీడియో ప్రసారం చేయగా, స్థానిక ఈఎస్ఆర్ఎంనగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ సూచించిన విధంగా విద్యార్థులందరూ ఒత్తిడితో కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలన్నారు. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా విద్యార్థుల కోసం నిర్వహించిన పరీక్ష పే చర్చ కార్యక్రమం విద్యార్థుల్లో మరింత స్ఫూర్తి నింపుతుందన్నారు. పదోతరగతి వరకు విద్యార్థులకు లక్ష్యాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండదన్న కలెక్టర్, చదువుపై దృష్టిసారిస్తే మంచి లక్ష్యాలు సాధించేందుకు మార్గంఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇవో బాలాజీరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, హెచ్ఎం శివరామప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-జిల్లా రెవిన్యూ అధికారి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : మార్చి 17 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. విజయభాస్కర్ రావు సంబంధిత అధికారులకు సూచించారు. వచ్చే నెల 17 నుండి 31 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులుతో సమన్వయ కమిటీ సమావేశం సోమవారం డిఆర్ ఓ చాంబర్ లనిర్వహించారు.ఉదయం 9:30 నుండి 12:45 వరకు నిర్వహించే ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 33,434 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి బాలాజీ రావు వివరించారు. అలాగే మొత్తం 1622 మంది ఇన్విజిలేటర్లు ను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణ కు జిల్లాలో 174 కేంద్రాలను ఏర్పాటు చేసామని, వీటిలో 16 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు వివరించారు. డి ఆర్ ఓ ఉదయభాస్కర్ రావు మాట్లాడుతూ, ఆయా పరీక్షాకేంద్రాల వద్ద సరైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రెవిన్యూ అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే పరీక్షలు జరుగు రోజుల్లో ఆయా కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసివేయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఒకేషనల్ విద్యా అధికారి మధుబాబు తో పాటు పోలీస్, ఆర్ టి సి, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం ఎంతమేర పెరిగింది: ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహ దేశవ్యాప్తంగా అటవీ విస్తీర్ణం పెరుగుదలపై ఎంపీ వేమిరెడ్డి లోక్సభలో పలు ప్రశ్నలు వేశారు. డిసెంబర్, 2024లో విడుదలైన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2023 ప్రకారం, 2021 నుంచి దేశంలోని అడవులు, చెట్ల విస్తీర్ణం 1445.5 చదరపు కి.మీ మేర పెరిగిందనేది వాస్తవమేనా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లోని జిల్లాల వారీగా పెరుగుదల వివరాలు కోరారు. దేశంలోని పశ్చిమ, తూర్పు కనుమల్లో అటవీ విస్తీర్ణం తగ్గుముఖం పట్టిందనేది నిజమేనా అని ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం 2024 డిసెంబర్ 21న విడుదల చేసిన ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ 2023 ప్రకారం.. 2021 రిపోర్టుతో పోలిస్తే దేశంలో అడవులు, చెట్ల విస్తీర్ణంలో 1445.81 చదరపు కిలో.మీటర్లు నికర పెరుగుదల ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో మొత్తం అటవీ, చెట్ల విస్తీర్ణం 8,27356.95 చదరపు కిలోమీటర్లు కాగా.. ఇది దేశ భౌగోళిక విస్తీర్ణంలో 25.17% గా ఉందన్నారు. 2023 ప్రకారం, దేశంలోని అటవీ విస్తీర్ణం 7,15342.61 చదరపు కిలోమీటర్లు కాగా.. ఇందులో పశ్చిమ కనుమలలోని పర్యావరణ సున్నిత ప్రాంతాలు కూడా ఉన్నాయని వివరించారు. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ - 2013తో పోలిస్తే.. -2023 మధ్య గత పదేళ్లలో దేశంలో 16630.25 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం పెరిగిందని వివరించారు. పశ్చిమ కనుమలలోని పర్యావరణ సున్నిత ప్రాంతంలో చాలా దట్టమైన అడవుల విభాగంలో 3465.12 చదరపు కిలోమీటర్ల పెరుగుదల నమోదైనట్లు పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023 రిపోర్టు ప్రకారం 2021తో పోలిస్తే విజయనగరం జిల్లాలో అత్యధికంగా 35.35 శాతం, నెల్లూరు జిల్లాలో 17.77శాతం, కోనసీమ జిల్లాలో 10.68 శాతం పెరుగుదల ఉందన్నారు.

14 నుండి కేంద్ర బడ్జెట్పై వామపక్షాల నిరసన కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఫిబ్రవరి 14 నుండి 20 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ పై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పది వామపక్ష పార్టీలు జాతీయస్థాయిలో పిలుపునిచ్చాయి అందులో భాగంగా నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సిపిఐ (ఎంఎల్) నాయకులు కె రాంబాబులు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నదని దీనిపైన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయని అందులో భాగంగా 14వ తేదీ నుండి 20 వరకు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రాంతాలలోని వార్డులలో విస్తృతంగా

మాబడి మాకు కావాలి

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని పెన్న బద్వేలు హరిజనవాడలో గల స్కూలును వచ్చే విద్యసం వత్సరము నుంచి యూపీ నుంచి ప్రైమరీగా డౌన్ గ్రేడ్ గా చేయాలని ప్రభుత్వం సూచించిం దని ఎంఈఓ ఉపాధ్యాయులు చెప్పగా సోమవారం రోజు స్కూలు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కలసి ఉపాధ్యాయులను స్కూలు లోనికి పోనివ్వకుండా స్కూలు గేట్లకు తాళాలు వేసి ధర్నా నిర్వహించారు. మా స్కూలు మాకు కావాలి మా స్కూలును వచ్చే విద్యా సంవత్సరం నుంచి హైస్కూలుగా కొనసాగించు వద్దు అని పిల్లల తల్లిదండ్రులు మేము ఎస్సీ కులమునకు చెందిన వారము, మా పిల్లలను వేరే ఊరుకు పంపి చదివించుకునే స్తోమత మాకు లేదు మా ఊరిలో ఉండే స్కూలు మాకు కొనసాగించాలని విద్యార్థులు మరియు,తల్లిదండ్రులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

బద్దెవోలులో పోలీస్ పికెట్

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు మండలం బద్దెవోలు గ్రామంలో ఆదివారం ఇరు వర్గాల ఘర్షణ చోటు చేసుకుని ఆసుపత్రి పాలు అయిన విషయం అందరికీ తెలిసిందే ఈ క్రమంలో సోమవారం సిఐ శివరామకృష్ణారెడ్డి గ్రామంలో విచారణ జరిపారు. అనంతరం గ్రామంలో పోలీస్ పికెట్ నిర్వహించారు ఎలాంటి ఘర్షణలకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి గ్రామంలో గొడవలు లేకుండా చేసేందుకు కృషి చేస్తాం అన్నారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిపికి గాయాలు

విశాలాంధ్ర :-మనుబోలు:మాజీ ఎంపీపీ బాలచంద్ర ప్రతాప్ సోమవారం రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల కార్యాలయాలకు వచ్చి రోడ్డు దాటుతుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు ఆయనను చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

ఎమ్మెల్యే పెళ్లి రోజు సందర్భంగా సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా సోమవారం టిడిపి కార్యకర్త సంబాయపాలెం బాలాజీ రెడ్డి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీధర్ రెడ్డి దంపతుల ఫోటోలతో కూడిన బ్యానర్ ను ఏర్పాటు చేసుకొని నగరం వ్యాప్తంగా పలు ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమ లో భాగంగా పేదలకు అన్నదానం నిర్వహిం చారు. ఆహారం, పండ్లు పలు కూడల్ల వద్ద పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలాజీ రెడ్డి మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి పై అభిమానంతో తాను సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రూరల్ ప్రాంతంలో తమ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నిర్వహిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు, నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేలా, ఆయన నూతన బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో టిడిపి కార్యకర్తలు అనిల్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని పూజలు

విశాలాంధ్ర -కావలి : ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఆరోగ్యం బాగా లేనందున ఆయన త్వరగా కోలుకోవాలని కావలి నియోజకవర్గ జనసేన నాయకులు, వీర మహిళలు జనసైనికులు కచ్చేరిమిట్టలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుదీర్, ఐటి కోఆర్డినేటర్ బాలు, 35 వ వార్డు ఇంచార్జి పవన్ కుమార్, 32 వ వార్డు ఇంచార్జ్ బెల్లంకొండ మస్తాన్, పానీ, సాదు శ్రీధర్, వీర మహిళలు కొప్పుల లక్ష్మి, లక్ష్మీ ప్రసన్న, పద్మ, ప్రసన్న, గౌతమి, అలేఖ్య, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

14 నుండి కేంద్ర బడ్జెట్‌పై వామపక్షాల నిరసన కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి) పర్యటించి ప్రజలకు ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల జరిగే నష్టాలను కార్పొరేట్ శక్తులు యొక్క లాభం ను వివరించేందుకు కృషి చేస్తున్నామని దానికి ఒక కార్యాచరణ రూపొందించడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోహన్ రావు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు :ఇంటూరు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వలేటివారిపాలెం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో లింగపాలెం పంచాయతీలో 167 నేషనల్ హైవే నుంచి రోళ్లపాడు గ్రామం వరకు 150 లక్షలతో నిర్మిస్తున్న బి.టీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు.కొండ సముద్రం కొత్తూరు గ్రామం నుంచి 167 బి నేషనల్ హైవే వరకు 150 లక్షల నిర్మిస్తున్న నూతన బిటి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.పోకూరు గ్రామంలోని శివాలయం వద్ద నుంచి సింగమనేనిపల్లె గ్రామం వరకు నూతనంగా 150 లక్షల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఆ గ్రామాల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఆయా గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలవలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర దేవ్, ఎస్ ఐ మరిడి నాయుడు, ఏపీఎం బ్రహ్మయ్య,ఏపీఓ ఉమ మహేష్,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, వలేటివారి పాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గొర్రెపాటి మాధవ, పిల్లి రామచంద్రా రెడ్డి, మార్లా వెంకటేశ్వర రెడ్డి,వలేటి నరసింహం, ఘట్టమనేని చెంచురామయ్య, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమల, గొట్టిపాటి హరికృష్ణ,నవులూరి సుబ్బా నాయుడు,నవులూరి రాజా రమేష్,అనుమాల సుధాకర్, మన్నం నరేష్,కాకుమాను ఆంజనేయులు,వలేటి మధు, మన్నం మాదవరావు,శనివారపు మాల్యాద్రి రెడ్డి,బద్దిపూడి సిఖామణి, కూడలి బాస్కర్, కామినేని రఘు, చొప్పర బ్రహ్మయ్య,ప్రగడ మోహన్, పంది లక్ష్మీ నారాయణ, చెంచు శ్రీనివాసులు,చొప్పర వసంత రావు,గురజాల బెంజిమెన్ మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ విస్తరణ మరియు ప్రభావం పై

రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :జేజేఎం ప్రారంభించిన సమయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొత్తం 95.53 లక్షల గ్రామీణ కుటుంబాలలో, రాష్ట్రంలోని 30.74 లక్షల గ్రామీణ కుటుంబాలకు (32.18%) కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 39.72 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లలో కుళాయి నీటి కనెక్షన్లు అందించబడ్డాయి.06.02.2025 నాటికి, దాదాపు 70.46 లక్షల (73.76%) కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 8.66 లక్షల కుటుంబాలు -కమ్యూనిటీకి చెందినవిబీ మరియు 3.78 లక్షల గృహాలు కమ్యూనిటీకి చెందినవి.రాష్ట్రంలో మొత్తం 48,353 ఆవాసాలు ఉన్నాయి, వాటిలో ఆవాసాలు 9,988బీ ఆవాసాలు 7,838 ఉన్నాయి. వీటిలో 3,570 ఆవాసాలకు మరియు 5400 ఎస్సీ ఆవాసాలకు తాగునీటివసతికల్పించబడినదని జలశక్తి మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి సోమన్న సమాధానం ఇచ్చరు

రక్తదానం యువత సామాజిక బాధ్యత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఒంగోలులోని రెడ్ క్రాస్ రక్త నిధి నందు రక్త నిల్వలు బాగా తక్కువగా ఉన్నందున వారికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ రోజు కందుకూరు లో("రక్త దాతల వాట్స్ ఆప్ సమూహము") మరియు "సక్షమ్" ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం జరిగింది. కందుకూరు డిఎస్పీ సి హెచ్. వి. బాల సుబ్రహ్మణ్యం రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త సేకరణ చేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ రక్త దానం యువత యొక్క సామాజిక బాధ్యత. ఈ శిబిరంలో ప్రకృతి వ్యవసాయ శాస్త్ర వేత్త నల్లూరి ప్రసాద్ దంపతులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు ,రక్త దాతల వాట్స్ ఆప్ గ్రూప్ అడ్మిన్ పూరిపర్తి శ్రీనివాస రావు, విలేకరి బొజ్జా చంద్ర మోహన్, కనపర్తి మల్లికార్జున(కానిస్టేబుల్), ఓరుగంటి రమేష్ , చన్నా రంగనాయకులు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్‌పై పెయింటింగ్‌లను పరిశీలించిన మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నగరంలోని స్థానిక ముత్తుకూరు గేటు వద్ద ఫ్లైఓవర్ పై వేస్తున్న పెయింటింగ్ లను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం రాత్రి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర ఖజానాఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో మరో మూడు నెలల్లో చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులను తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి చెప్పారు.ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ నిబంధనలను చాలా వరకు సడలించామన్న మంత్రి ఈనెలాఖరులోగా ఐదంతస్తుల బిల్డింగ్ అనుమతులను సరళ తరం చేస్తున్నామని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న భవన నిర్మాణ యజమానులకు అధికారులతో ప్రమేయం లేకుండా అనుమతులను మంజూరుచేస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ నిబంధనలు వర్తిస్తాయని ప్రజలందరూ ప్రస్తుత నిబంధనల మేరకు బిల్డింగ్ అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.2014లో మంత్రిగాఉన్న సమయంలో నగరంలోని పార్కులన్నిటిని ఆధునికరించడం జరిగిందని అలాగే డివైడర్లను ఏర్పాటు చేసి మొక్కలను పెంచి సుందరంగా తీర్చిదిద్దామని, వైసిపి ప్రభుత్వం వచ్చి వాటిని అడ్డగోలుగా నిర్వీర్యం చేసిందనన్నారునెల్లూరు నగరంలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్లను ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలలో ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించ దంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు అమృత్ పథకం, స్వచ్ఛభారత్ పథకాల కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి శరవేగంగా అభివృద్ధిపనులుచేస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధికి మరో వెయ్యి కోట్ల నిధులు అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారురాష్ట్ర ప్రజలు మరి కొద్ది రోజులు సహకరిస్తే పరిపాలన గాడిలో పడుతుందని ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

లక్ష్మీపురం సెంటర్‌లో ఎస్‌బిఐ ఎటిఎం సేవలు

విశాలాంధ్ర:రాపూరు:రాపూరు లో ఆర్టీసి బస్టాండ్ సమీపంలో కోరా బిల్డింగ్ లో వుండిన ఎస్ బి ఐ ఎటిఎం సేవలను లక్ష్మీపురం గాలి మిషన్ సెంటర్లో,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వీది ఎదురు సందు ఎంట్రాన్స్ లో ఎస్ బి ఐ ఎటిఎం సేవలు ఏర్పాటు చెయ్యండి జరిగింది.

భూముల రీ సర్వే పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు: భూముల రీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించే నిమిత్తం పైనాపురం రెవెన్యూ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్ సోమవారం ముత్తుకూరు మండలం, పైనాపురం రెవెన్యూ గ్రామంలో చేపట్టినటువంటి రీ సర్వే ప్రక్రియ పై భూములు గల రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించబడినది. ముసునూరు వారి పాలెం గ్రామ సచివాలయం లో ఉదయం జరిగిన ఈ గ్రామసభ కు కె.శ్రీనివాసులు రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, పి. అనురూప్ మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో పాటు పైనాపురం గ్రామ రైతులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ అవగాహన సదస్సులో రీ సర్వే ప్రక్రియను వివరించడం తో పాటు పట్టా భూముల సర్వే జరుగు సమయంలో రైతుల సహకారం తప్పనిసరి అని, రైతులు విధిగా సర్వే జరుగు సమయంలో హాజరయ్యి వారి యొక్క భూములను స్వయానా వారే అనుభవ గట్లను చూపించవలసినదిగా కోరడం జరిగింది. అలాగే ప్రస్తుత అడంగల్ నందు ఏవైనా మార్పులు, చేర్పులు చేయవలసియున్న వివరాలను రైతుల వద్ద నుంచి సేకరించడమైనది.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో నిర్వహించారు. మండల కేంద్రంలోని జడ్పీ హస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శేషగిరిరావు. మెడికల్ ఆఫీసర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అబ్బాస్ అలీ,ఉపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి హాజరైనారు. మండలం లోని ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు లోపు విద్యార్థులు అందరిచే ఆల్బెండోజోల్ మాత్రలను నమిలి మింగించరు, ఈ కార్యక్రమంలో కుల్లూరు పీహెచ్ షరూన్ ఆశాలు, ఝాన్సీ, స్వాతి, సిబ్బంది , పాఠశాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి), కందుకూరు నందు ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు మరియు సిబ్బందికి పంపిణీ చేశారు. కళాశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ అవగాహన దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. రవికుమార్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో పరిశుభ్రంగా ఉంటే వందకి 100% నులుపురుగులను మనమే నివారించుకోవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ కోట సుధాకర్ రావు మాట్లాడుతూ శారీరక పరిశుభ్రతతో పాటు, పోషకాహారం తీసుకోవడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చని, తద్వారా అనారోగ్యం బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం ఏరియా హాస్పిటల్ నుండి వచ్చిన ఏ.ఎన్.ఎమ్. కల్యాణి విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

సర్వేపల్లి వైపు వెళ్లే బస్సుల ఫ్లాట్ ఫామ్ మార్చాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు: నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న సర్వేపల్లి వైపు వెళ్లే బస్సుల ప్లాట్ఫామ్ను ప్రస్తుతం ఉన్న దగ్గర కాకుండా మరొక చోటికి మార్చాలని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరులోని ఆర్టీసీ బస్టాండ్ నందు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నుంచి గొలగమూడి, సర్వేపల్లి, కసుమూరు వైపు పలు గ్రామాలకు వెళ్లే బస్సులు కోసం వేచి ఉండే ప్రయాణికులు ప్రస్తుతం పై గ్రామాల కు వెళ్లే బస్సు స్టాప్ పక్కనే బాత్రూమ్స్ ఉండటం వల్ల వాటిని నిత్యం క్లీనింగ్ చేయకపోవడం వల్ల వచ్చే దుర్వాసనల వల్ల అక్కడ బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండలేక దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణం బస్సులు ఆగే ప్లాట్ ఫామ్ మార్చాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.ఆ దుర్వాసనకి ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా వర్షం వస్తే బస్ స్టాప్ లో కూర్చునే దానికి కూడా వసతి లేని పరిస్థితి, కనీసం ఫ్యాన్లు కూడా తిరగవు, దోమలు కుట్టి అల్లాడిపోయే పరిస్థితి ఉందన్నారు. వీటన్నిటిని గమనించి ప్రయాణికుల దగ్గర ఈరోజు కూటమిలో భాగమైన జనసేన పార్టీ నుంచి సంతకాలను సేకరించడం జరిగిందన్న రు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. త్వరితగతిన ప్రయాణికుల ఇబ్బందులను గమనించి సర్వేపల్లి వైపు వెళ్లే బస్సులు ఆగు స్థలాన్ని ఆధునికరించే విధంగా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేచి ఉండు స్థలానికి సంబంధించి కనీస వసతులు కల్పించే విధంగా మా వంతు మేము ప్రజల కోసం ప్రయాణికుల కోసం కృషి చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, సుమన్ ,చిన్న, మనుబోలు మండల నాయకులు శీను, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కాలేజీలలో మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గండిపాలెం వైద్య అధికారిని డాక్టర్ ఎం శివ కల్పన సూపర్వైజర్ అంకమ్మ గన్నేపల్లి గడ్డం వారి పల్లి హైస్కూల్ నందు విద్యార్థులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించి మాత్రలు మింగించారు స్థానిక బీసీ కాలనీలో డాక్టర్ ఎన్ ఎన్ వినీత కలసపాటి. వెంకటసుబ్బయ్య హెల్త్ ఎడ్యుకేటర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పిల్లలకు చేతుల పరిశుభ్రత జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. పట్టణంలోని సూర్య స్కూల్ నందు సి.హెచ్.ఓ శివకుమారి విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోళ్ళు మాత్రలు పంపిణీ చేశారు. ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలు మగ ఆరోగ్య సహాయకులు ఆశా కార్యకర్తలు కేటాయించిన పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. మండల వైద్యాధికారిని శివ కల్పన మాట్లాడుతూ ఈరోజు 59 అంగన్వాడి సెంటర్లు, 60 ప్రభుత్వ పాఠశాలలు, 9 ప్రైవేట్ పాఠశాలలు ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, మూడు ప్రైవేటు జూనియర్ కాలేజీలు, రెండు డిగ్రీ కాలేజీలోని దాదాపు 8348 మంది విద్యార్థులకు గాను 8121 మంది విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేసి 97% లక్ష్యాన్ని సాధించినట్లు ఆమె తెలిపారు ఈరోజు స్కూలుకు రాని బాల బాలికలకు ఈనెల 17వ తేదీన మాత్రలు వేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల అధికారులకు,వైద్య ఆరోగ్య సిబ్బందికి ఉపాధ్యాయులకు అంగన్వాడి సిబ్బందికి పిల్లల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ అంగన్వాడి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కార్యకర్తలు పాల్గొన్నారు

నులిపురుగుల మందులు పంపిణీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని అన్ని పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సోమవారం మండలం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యులు దేవి కృప ఆధ్వర్యంలో నులి పురుగుమందుల నివారణ కొరకు విద్యార్థిని విద్యార్థులకు టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. మండల విద్యాశాఖ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి. ఎం ఈ ఓ లు మధుసూదన్, హేమ సుందర్, గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కృష్ణపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు దేవీ కృప, ప్రిన్సిపాల్ సుజాత, సిహెచ్ఓ శుక్కూర్, పీహెచ్ఎన్. ఉష, హెచ్ వి. నిర్మల, ఆరోగ్య సహాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో నిర్వహించారు , మండల కేంద్రంలోని జడ్పీ హస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి గోవర్ధన్, వైద్య అధికారి మారుతీ రావు, పాఠశాల హెచ్ఎం రామ్మోహన్ పాల్గొన్నారు. ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు లోపు విద్యార్థులు అందరిచే ఆల్బెండోజోల్ మాత్రలను 300 మంది స్కూల్ పిల్లలకు మింగించరు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కరరావు, ఏఎన్ఎం శ్రావణి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం తుమ్మలపెంట గురుకుల పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణ దే సందర్భంగా కావలి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి.బ్రిజిత ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా డాక్టర్ పి.బ్రిజిత మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్స రముల పిల్లలు స్కూల్ కి వెళ్లేవారు గాని స్కూల్కి వెళ్ళని వారు గాని ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీల ద్వారా ఆల్బెండజల్ 400 ఎం జి టాబ్లెట్లు మొదట చప్పరించి నమిలి ఆ తర్వాత మింగాలని తెలిపారు. 10,వ తేదీన గైహాజరైన పిల్లలు ఈ నెల 17వ తారీఖున టాబ్లెట్ అందివ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగులు వల్ల ఎనిమియ, నీరసం ,పౌష్టిక ఆహార లోపము , ఆకలి మందగించటం , చదువుల మీద శ్రద్ధ తగ్గటం జరుగుతుంది అని అలాగే చేతులు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని అందరూ వ్యక్తిగతంగా మరుగుదొడ్లు వాడాలని ఇలా చేయటం వల్ల నులిపురుగులను నివారించవచ్చునని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట వైద్యాధికారి డాక్టర్ . ఏ.అనిల్ కుమార్ ,సహాయక సిబ్బంది భాస్కర్ ఉపాధ్యాయులు వేణు , ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొనడం జరిగింది.

మొదటి వార్షికోత్సవం

పూర్తి చేసుకున్న ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ

విశాలాంధ్ర-గుడ్లూరు: ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ,గుడ్లూరు స్థాపించి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ఆ సంస్థ సిబ్బంది ఘనంగా వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు,దృష్టి దోషాలు వంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా చికిత్స చేయడమే కాకుండా అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా నిర్వహించబడనని తెలియజేసి, విస్తృత ప్రచారం కల్పించి కంటికి సంబంధించిన సమస్యలతో ఏ ఒక్కరు బాధపడకూడదని సంస్థ ఇంచార్జి శ్రీమతి పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వర్లురావు, సంస్థలో పనిచేయు ఉద్యోగులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మండల అతిథి గృహం

మందు బాబులకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా -పటిచుకొని అధికారులు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల కేంద్రంలో మండల అతిథి గృహం, మందు బాబులకు అడ్డా గా మరింది గత ప్రభుతంలో 5సంవత్సరాలు పాటు సచివాలయం-2గా వున్న ఈ అతిథి గృహం నూతన సచివాలయ భవనాలు ఏర్పాటు అయిన తరువాత నిరుపయోగంలో ఉంది. రాత్రిపూట మందుబాబులకు మరియు అసాంఘిక కార్క్రమాలకు అడ్డాగా మారిపోయింది. అన్ని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి దానిని వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నా

విశాలాంధ్ర-మనుబోలు: రైతు పండించిన దాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తాహా ల్దార్ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. ఈ సందర్భంగా రైతు నాయకుడు దేవదానం మాట్లా డుతూ గత ప్రభుత్వంలో మూడేళ్లు పాటు 20 వేలకు ఎప్పుడు నేను కొనుగోలుగా తగ్గలేదని అన్నారు. 23 వేలకు పైగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ 500 రైతు సేవ కేంద్రాలు ఉన్నాయని చెప్పారని, ఇప్పుడు ఎక్కడ రైతు సేవ కేంద్రాలు కాన రావడంలేదని విమర్శించారు. కల్లాలు ఇప్పుడిప్పుడే రైతులు పండించిన ధాన్యాన్ని దళారులు మిల్లర్లు 16 17 వేలకు కొలుస్తున్నారని,అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దళారులు మిల్లర్లపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెముడుగుంట అధిశేషయ్య,శ్రీహరి, చెన్నయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పాత డంపర్ బిన్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయండి : కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నగరవ్యాప్తంగా ఉన్న పాత డంపర్ బిన్స్ స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ పనులను మెరుగు పరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక బట్వాడి పాలెం సెంటర్, వెహికల్ షెడ్, టీ.బి హాస్పిటల్ వెహికల్ షెడ్, బారా షహీద్ దర్గా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వెహికల్ షెడ్ లో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. టీబి హాస్పిటల్ వెహికల్ షెడ్ లో చెత్త తరలింపు వాహనాలను పరిశీలించారు. వాహనాలకు అవసరమైన పెయింటింగ్ పనులు, మరమ్మతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు అన్ని డివిజన్లలో చెత్త సేకరణ వాహనాలు తిరిగే విధంగా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక బారాషహీద్ దర్గా ప్రాంగణంలో ఉంచిన నూతన పుష్ కార్టులు, డంపర్ బిన్స్ లను కమిషనర్ పరిశీలించారు. అవసరమైన అన్నిచోట్ల వాటిని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డి.ఈ.ఈ. రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణం గాయత్రి నగర్ వద్ద టిడిపి నాయకులు కలికి గిరీష్ రెడ్డి-శ్రీ సాయి శివ ప్రియ నూతనంగా ఏర్పాటు చేసిన కలికి ఫ్యామిలీ రెస్టారెంట్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,టిడిపి నాయకులు సన్నిబోయిన నారాయణ, తిరువీధి ప్రసాద్, సన్నిబోయిన కమల్, కేతిరెడ్డి విష్ణు తేజ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారం పొందండి: అదనపు కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్థానిక సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను పొందేందుకు లబ్దిదారులు ఆసక్తి చూపిస్తున్నారని, అయితే బ్యాంకు రుణాలు పొందేందుకు తప్పనిసరిగా మంచి సిబిల్ స్కోర్ వారికి ఉండాలని సూచించారు. టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్దిదారులకు కేటాయించనున్నామని అదనపు కమిషనర్ తెలిపారు. ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరుకు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకుంటున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో స్థానికులు కూడా భాగస్వాములు అయితే పనులు మరింత పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విభాగాల వారీగా ఇంజనీరింగ్ - 25, హౌసింగ్ -40, టౌన్ ప్లానింగ్ - 9, రెవెన్యూ - 1, అకౌంట్స్- 2, మొత్తం - 77 ఫిర్యాదులను అందు కున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సి.పి హిమబిందు, మేనేజర్ ఇనాయ తుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలని అధికారులకు వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: వెన్నెలకంటి రాఘవయ్య భవన్ సమీపంలో ఆక్రమణలు తొలగించాలని కార్పొరేషన్ అధికారులకు యానాదుల సంక్షేమ సంఘం వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ 46వ డివిజన్ వెన్నెకంటి రాఘవయ్య భవన్ బయట ఆక్రమణదారులు గట్టి కట్టడాలను కట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రోడ్డును ఆక్రమించి సుమారు 10 అంగళ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని తెలిపారు. ఈ ఆక్రమణలతో వాహనదారులకు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణల పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తలపల చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర నాయకులు తిరివీధి సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణంలోని ముసునూరులో ఉన్న కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయంలో జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ జి.రాజేశ్వరరావు చెప్పారు. ఈ మేరకు విద్యాల్య ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఫిర్యాదు మేరకు వేగంగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. కాగా విద్యార్థినిలతో సీఐ సుదీర్ఘంగా మాట్లాడారు. విద్యాలయం ప్రాంగణంలో చుట్టూ రాత్రి వేళల్లో లైటింగ్ తక్కువ ఉంటుందని సీఐకు విద్యార్థినిలు చెప్పారు. దీంతో ఆయన లైటింగ్ వసతి మెరుగు పరిచేందుకు తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటానని తెలిపారు. దాతలతో మాట్లాడి ప్రాంగణంలో లైటింగ్ సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరిస్తానని తెలిపారు.

రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించుకొన్న భూములను

ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

విశాలాంధ్ర -కావలి: రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించుకొన్న భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని పేదల ఇళ్ళ స్థలాలకు ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిరసన తెలియచేసి ఆర్‌డిఓకి వినతిపత్రం అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలి పరిసర ప్రాంతాలలో భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంచేసే వారు ఎక్కువగా సిజెఎఫ్ భూములు, మేత పోరంబోకు, గుంటలు, గట్లు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటున్నారని తెలిపారు. తద్వారా కోట్లు గడిస్తున్నారని తెలిపారు. వీరేమి దాన కర్ణులు కారని తెలిపారు. మహేంద్ర రియల్ ఎస్టేట్ మహేంద్ర పదిమందికి అన్నదానం చేసారని తెలిపారు. ఆక్రమించిన భూముల్లో ప్రభుత్వ సర్వే ప్రకారం కేశవనాయుడు భూముల్లో 60 ఎకరాలు ఉందని తెలిపారు. కాబట్టి భూములు స్వాధీనం చేసుకొని ఇళ్ళ స్థలాలకు పేదలకు ఇవ్వాలని తెలిపారు. టిడిపి నాయకులు కొందరు లోపాయికారి ఒప్పందాలు చేసుకొన్నారని తెలిపారు. బోగోలు మండలంలోని తిప్పదగ్గర ఇదే ప్రకారం కొందరు చెరువులను ఆక్రమించుకొన్నారని తెలిపారు. రియల్ ఎస్టేట్ భూములపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా ఉందని తెలిపారు. రైతు వారి పట్ట సర్వే నెంబర్ తీసుకొని ఆ భూమి మొత్తం 50 ఎకరాలకు వర్తింప చేసి ప్రభుత్వ భూమి కూడా కలుపుకొని నాయకుల ఆశీస్సులు తీసుకొని అమ్ముకొన్నారని తెలిపారు. కావలి ప్రాంతంలో ఆక్రమించుకొన్న 150 ఎకరాలు 1000మందికి 15 అంకణాలు చొప్పన ఇళ్ళ స్థలాలు వస్తాయని తెలిపారు. ఉదారంగా ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఆర్‌డిఓ విచారించి ప్రభుత్వ భూములు ఉంటే సహించమని ఎమ్మెల్యే దీనిపై కఠినంగా ఉన్నారని తప్పకుండా భూములను స్వాధీనం చేసుకొంటామని అన్నారు. ఈధర్నాలో జరుగుమల్లి విజయరత్నం, కత్తి ప్రభాకర్, చలంచర్ల లక్ష్మయ్య, పి శ్రీనివాసులు, భాస్కర్, అనేకమంది పాల్గొన్నారు.